మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :142 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 19-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# అదానీ గొప్ప మనసు..

నమస్తే హైదరాబాద్ : దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ గొప్ప మనసు చాటుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తోన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి భారీ విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఫౌండేషన్ ద్వారా రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూ.100 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును శుక్రవారం హైదరాబాద్‌లో అందజేశారు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు. ఈ మేరకు తెలంగాణ సీఎంఓ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అందుకు సంబంధించిన ఫోటోలను పంచుకుంది.అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం కలిశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రకటించిన రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఈ గొప్ప ప్రయత్నానికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా అదానీ హామీ ఇచ్చారు.' అని



తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతకుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్కిల్ యూనివర్సిటీ బోర్డ్ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా..



నమస్తే హైదరాబాద్ : యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాను నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఆయన ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగుతారని గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలోని ముచ్చర్ల, బేగరికంచె ప్రాంతంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేపడుతోంది ప్రభుత్వం. మొత్తం 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ప్రతి ఏడాది లక్ష మందికిపైగా శిక్షణ ఇచ్చేలా రానున్న రోజుల్లో ఈ స్కిల్ యూనివర్సిటీని విస్తరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవంతిలో ఈ స్కిల్ యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

# కేఏ పాల్ శాపనార్థాలు



నమస్తే హైదరాబాద్ : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపాలని చూసిన వారు ప్రపంచంలో ఉన్నవారు అందరూ చచ్చారని తెలిపారు. మీరు చనిపోవాలి అనుకుంటే.. తనను చంపాలని ఆలోచన తెచ్చుకోవాలని సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా తనను చంపాలని బెదిరింపు కాల్స్ చేస్తున్న వారికి గట్టిగా హెచ్చరికలు చేస్తూనే వారికి శాపనార్థాలు పెట్టారు. తాను తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై కేసులు వేశానని.. అయితే వారు డిస్క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయని.. అందుకే తనకు బెదిరింపులు వస్తున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు. "నేను దేవుడు పంపగా వచ్చాను. మంచి చేయడానికి వచ్చాను. ప్రజల కొరకు పోరాటం చేయడానికి వచ్చాను. అలాంటిది నా మీద మీరు కుట్రలు పన్నుతారా. నాకు ఉన్న సెక్యూరిటీని కూడా తొలగించాను. ప్రభుత్వం నాకు సెక్యూరిటీ ఇస్తా అంటోంది. కానీ నాకు సెక్యూరిటీ ఆ దేవుడే. నన్ను చంపాలనుకున్నవారు కలలో కూడా బాగుపడరు. నన్ను చంపాలని ప్రయత్నిస్తున్న ప్రతీ ఒక్కరు చస్తారు. చచ్చిన తర్వాత మీరు నరకానికి వెళ్తారు. నేనైతే స్వర్గానికి వెళ్తాను. ఎందుకంటే నేను పుట్టిన తర్వాత అంతా మంచే చేశాను. అనాథలు, వితంతువులను ఆదుకున్నాను. యువతకు ట్రైనింగ్ ఇచ్చాను. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు ఆపి శాంతిని నెలకొల్పాను" అంటూ కేఏ పాల్ తీవ్ర శాపనార్థాలు పెట్టారు.

# సీఎం రేవంత్‌కు హరీష్ సవాల్



నమస్తే హైదరాబాద్ : మూసీ నది పునరుజ్జీవం పేరుతో సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెర తీశారని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. నిన్నటి సీఎం రేవంత్ ప్రెస్‌మీట్‌లో ఏఐ గ్రాఫిక్స్ హైరైజ్ బిల్డింగులు చూపించి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ వెనుక దాగి ఉన్న స్టంట్ ఏంటో తెలియాల్సి ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో నేడు ప్రెస్‌మీట్ నిర్వహించిన హరీష్.. రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు.మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను బలవంతంగా తరలించారన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను హరీష్ తప్పుబట్టారు. మూసీ నుంచి మల్లన్నసాగర్, రంగనాయక సాగర్‌కు వెళ్దామని సీఎంకు సవాల్ విసిరారు. స్వయంగా తానే కారు డ్రైవింగ్ చేస్తానని.. పక్కన కూర్చుంటే ఇద్దరం కలిసి అక్కడకు వెళ్దామని అన్నారు. 'సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్ కదా.. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. నేను డ్రైవ్ చేస్తా.. నువ్వు పక్కన కూర్చో. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలనీ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం. అక్కడే కూర్చొని మాట్లాడుదాం.'

2లో

# 9 యూనివర్సిటీలకు వీసీల నియామకం..



నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలోని 9 యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వీసీల పేర్లతో కూడిన నియామక దస్త్రాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించగా.. ఆయన సంతకం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా కొత్త వీసీల నియమాకానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ 9 యూనివర్సిటీల్లో ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యానవన విశ్వ విద్యాలయం ఉన్నాయి.

2లో

# గ్రూప్ 1 పరీక్షలు యథాతథం.

నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించేందుకు లైన్ క్లియర్ అయింది. ఈ నెల 21వ తేదీ నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు వేసిన పిటిషన్లను ఇప్పటికే సింగిల్ బెంచ్ కొట్టివేయగా.. వారు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో యథావిధిగా సోమవారం నుంచి తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు.. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు సంబంధించి.. ఈనెల 15వ తేదీన తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్లను హైకోర్టు సింగిల్

2లో

# ఈశా ఫౌండేషన్‌కు భారీ ఊరట.

నమస్తే హైదరాబాద్ : ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మహిళలు సన్యాసం తీసుకునేలా ఈశా ఫౌండేషన్ ప్రేరేపిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు తోసిపుచ్చింది. ఈ ఫౌండేషన్‌పై నమోదైన కేసు విచారణను అత్యున్న న్యాయస్థానం క్లోజ్ చేసింది. తమిళనాడులోని కోయంబత్తూరులో జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా సెంటర్‌లో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా సెంటర్‌లో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయారన్నారు. తమ కుమార్తెలను రూమ్‌లో లాక్ చేసి%ూ% చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు.దీనిపై ఇటీవల విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. ఈశా యోగా కేంద్రంపై ఇప్పటి వరకు ఎన్ని క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి వివరాలు తమకు అందజేయాలని పోలీసులకు ఉత్తర్వులిచ్చింది. ఆశ్రమంలో ఉన్న అందరినీ విచారించాలని సూచించింది. దీంతో ఈశా



ఫౌండేషన్.. సుప్రీంకోర్టుకు వెళ్లింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం%ూ% హైకోర్టు

2లో

# ఈశా ఫౌండేషన్‌కు భారీ ఊరట.

ఆదేశాలపై స్టే ఇచ్చింది. అనంతరం హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు ట్రాన్స్‌ఫర్ చేసుకుంది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని తమిళనాడు పోలీసులను ఆదేశాలు జారీ చేసింది.సుప్రీం ఆదేశాల మేరకు పోలీసులు రిపోర్ట్ సమర్పించారు. ఆ ఇద్దరు యువతులను విచారించగా.. తమను ఎవరూ ప్రలోభాలకు గురిచేయలేదని.. చిత్ర హింసలు పెట్టలేదని%%% ఇష్టపూర్వకంగానే ఆశ్రమంలో ఉన్నట్లు వారు చెప్పారని పోలీసులు అందులో పొందుపరిచారు. సుప్రీం విచారణ సందర్భంగా ఇద్దరు యువతుల్లో ఒకరు సుప్రీంకోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. పోలీసుల రిపోర్ట్ పరిశీలించిన ధర్మాసనం.. "వారిద్దరు మేజర్లు. వారి ఆచూకీ ఎక్కడుందో వివరంగా ఉంది. తమకు నచ్చిన కారణంతోనే ఆశ్రమంలో ఉన్నట్లు చెప్పారు. అందువల్ల హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టేస్తున్నాం. ఇక, ఈ కేసులో హైకోర్టు నుంచి తదుపరి ఆదేశాలు అవసరం లేదు" అని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

# సీఎం రేవంత్‌కు హరీష్ సవాల్

అని హరీష్ సవాల్ విసిరారు.మల్లన్న సాగర్, రంగనాయక సాగర్‌లో బాధితులుగా మిగిలిన వారికి రెండురెట్ల పరిహారంతో పాటు 250 గజాల ఇండ్లు మున్సిపాల్టీలో కట్టించామన్నారు. 18 ఏండ్లు నిండిన వారందరికీ ఆర్‌ఆండ్‌ఆర్ ప్యాకేజీ అందించామని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి మల్లన్న సాగర్ నిర్వాసితుల పట్ల అంత ప్రేమ ఉంటే మిగిలిపోయిన వారికి ఆర్‌అండ్‌ఆర్ కోసం మరో రూ.200 కోట్లు అందించి సహాయం చేయాలన్నారు.

# గ్రూప్ 1 పరీక్షలు యధాతథం.

బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ తీర్పు వచ్చిన రెండు రోజుల తర్వాత అభ్యర్థులు మళ్లీ కోర్టు మెట్లెక్కారు. అయితే సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ముగ్గురు అభ్యర్థులు డివిజన్ బెంచ్ ముందు అప్పీల్ చేశారు. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్.. పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపింది. తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు మొత్తం 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జూన్ 9వ తేదీన నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు.

మరోవైపు.. గ్రూప్ 1 అభ్యర్థులు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ను రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు.. తమ లాయర్ వివరించినట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. అయితే అక్టోబర్ 21వ తేదీన మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు వాయిదా వేసినట్లు తెలిపారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా.. సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చే లోపే జీవో 29ను రద్దు చేయాలని గ్రూప్ 1 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# 9 యూనివర్సిటీలకు వీసీల నియామకం..

అయితే వీసీల నియామకానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. మొత్తం 1380కిపైగా అప్లికేషన్లు రావడంతో వీసీల ఎంపిక బాధ్యతను తెలంగాణ విద్యాశాఖ సెర్చ్ కమిటీలకు అప్పగించింది. ఆ దరఖాస్తులను అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన సెర్చ్ కమిటీ.. చివరికి ఒక జాబితాను తయారు చేసి ఇటీవలె గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించింది. ఆ జాబితాను పరిశీలించిన గవర్నర్.. చివరికి ఆమోదం కల్పించారు. దీంతో 9 వర్సిటీలకు వీసీలను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది.

**యూనివర్సిటీ పేరు- కొత్త వీసీ**

ఉస్మానియా యూనివర్సిటీ – ప్రొఫెసర్ కుమార్
కాకతీయ యూనివర్సిటీ – ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి
మహాత్మా గాంధీ యూనివర్సిటీ – ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్
తెలంగాణ యూనివర్సిటీ – ప్రొఫెసర్ యాదగిరి రావు
పాలమూరు యూనివర్సిటీ – ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్
తెలుగు యూనివర్సిటీ – ప్రొఫెసర్ నిత్యానందరావు
శాతవాహన యూనివర్సిటీ – ప్రొఫెసర్ ఉమేష్ కుమార్
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ – అల్దాస్ జానయ్య
కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం – ప్రొఫెసర్ రాజిరెడ్డి

## నూతన ఇంచార్జి ఎంపీడీవోను సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 18) నాగారం మండలం నూతన ఇన్చార్జి ఎంపీడీవో గా కె.మారయ్య బాధ్యత స్వీకరించిన సందర్భంగా నాగారం మండలం పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి రకరకాల కారణాలు చెబుతూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద ఇస్తానున్న 2500 రూపాయలు ఏమైనవి అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలన్నారు. రకరకాల కారణాలు చెబుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కన పెడుతున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ విషయంలో అనేక తప్పిదాలు చేసిందని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ఒకపక్క రైతులు బలి అయిపోయారని ఆవేదన చెందారు.ఇప్పటికైనా రుణమాఫీ విషయంలో తగు జాగ్రత్త వహించి అందరికీ రుణమాఫీ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుబంధు పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలని నిలదీశారు. ఎవరి భూములు వారికి దక్కాలని ధరణిలో మార్పులు చేస్తామని ఇంతవరకు ఎందుకు చేయలేదని నిలదీశారు. ఈ విధంగా ప్రతి పథకం ఏదో ఒక వంక పేరుతోటి అమలు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా నిరుద్యోగ భృతి ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదు అన్నారు. అలాగే వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,దివ్యాంగులకు పెన్షన్ పథకాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, రద్దీకి తగినట్లుగా బస్సులు పెంచకుండా ఆ పథకం నీరు కారే విధంగా చేస్తుందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ఇలాగే హామీలు అమలు కాకుండా కాలం గడిపితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇచ్చిన హామీలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, కోశాధికారి జయమ్మ, భాస్కర్, జానయ్య, జలెందేర్, యేసు, ఎల్లమ్మ,పద్మ, అనసుర్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ జిల్లా అధ్యక్షునిగా ముత్యాల బాలకృష్ణ ఎన్నిక



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 18: తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లోని జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి గ్రామానికి చెందిన ముత్యాల బాలకృష్ణ ఎంబికె న్యూస్ ఛానల్ సీఈవో ను తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్ అధికారికంగా శుక్రవారం రోజున నియమించారు. అనంతరం ముత్యాల బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీని 50 మందితో వేయడం జరుగుతుందని అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ గారికి మరియు టైగర్ అలీ నవాబ్ గారికి గూడెం మధు గౌడ్ గారికి రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల కరుణ కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు.......

**ప్రాథమిక స్థాయిలోనే నియంత్రించాలి....**
**జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి**




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో ఉపేంక్షించవద్దని వాటి విషయంలో కఠినంగా వ్యవరించాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు ఎటువంటి తప్పిదాలకు పాల్పడ్డా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. జోన్ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగంపై జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ స్థాయిలో ఎస్టీఎఫ్‌ల పనితీరు, కోర్టు కేసులు,ఆర్‌టీఐ, లోకాయుక్త, రహదారి విస్తరణ, టీఎస్ బి పాస్ లో అనుమతుల ప్రక్రియ, పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుంచి వచ్చే వినతులు, ప్రభుత్వ స్థలాలు, జీహెచ్‌ఎంసీ పార్కులు, ఫుట్ పాత్‌ల, నాలాల ఆక్రమణలపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా జడ్‌సీ మాట్లాడుతూ టీఎస్ బీపాస్ ద్వారా అనుమతుల జారీని ప్రభుత్వం సులువు చేసినందున నిర్మాణ దారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చి తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసారు. నిర్మాణాలకు సంబంధించిన కోర్టు కేసులలో కౌంటర్‌లను సకాలంలో ఫైల్ చేయాలని, ఏమాత్రం జాప్యం లేకుండా చూడాలని జడ్‌సీ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా రహదారి విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలని, ఇందుకోసం ఆస్తుల గుర్తింపు, సేకరణను వేగవంతం చేయాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న స్థలాలలో ఎట్టి పరిస్థితులలో నిర్మాణాలు జరగవద్దని, పర్యవేక్షణ ,చర్యల పరంగా నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. నిర్మాణాల పరంగా క్షేత్రస్థాయిలో తగు తనిఖీలను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, కార్యాలయాలలో కూర్చుని అనుమతులు మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని జడ్‌సీ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్యామ్‌కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్లు, న్యాక్ ఇంజినీర్లు, ఎస్టీఎఫ్ అధికారులు, చైన్‌మన్లు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా జహంగీర్ ఏకగ్రీవ ఎన్నిక



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా పోతరాజు జహంగీర్ ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జహంగీర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించడంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాదిగా పెంచుకుంటామని అన్నారు.

# పాఠశాలలో సదుపాయాల కోసం చందానగర్ జాయ్ అలుక్కాస్ రూ. 2,52,500/- విరాళం




నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్):శేరిలింగంపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కోసం చందానగర్ బ్రాంచ్ జాయ్ అలుక్కాస్ ప్రతినిధులు పాఠశాలలో కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సదుపాయాలకోసం రూ. 2,52,500/- రూపాయల చెక్కును కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాయ్ అలుక్కాస్ మేనేజర్ రతీష్, అకౌంట్ మేనేజర్ ప్రశాంత్ లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాయ్ అలుక్కాస్ వారు మంచి ఆలోచన తో ముందు రావడం చాలా సంతోషకరమైన విషయమని వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నప్రభ, ఉపాధ్యాయులు భాస్కర్ యాదవ్, బల్వంత్ రెడ్డి, వీరేశం, లక్ష్మి, ఉదయ కుమారి, కరుణ, ధనలక్ష్మి, రవీందర్, శ్రీనివాస్ , సందయ్య నగర్ ప్రెసిడెంట్ బస్వరాజ్, నెహ్రూనగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) గత కొద్ది రోజుల క్రితం తొర్రూరు షాపింగ్ మాల్లో జరిగిన సంఘటనలో కాలికి తీవ్రంగా గాయాలవ్వడంతో హైదరాబాదులో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వీరాభిమాని లోడింగ్ అశోక్ శుక్రవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామికి ముక్కులు తీర్చుకొని తిరుపతి లడ్డు ప్రసాదమును పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందజేశారు.

# వైబ్ మీడియా ఎంటర్టైన్మెంట్ చానెల్ లోగో లాంచ్

## సృజనాత్మకతకు నాంది వైబ్ మీడియా చైర్మెన్ శ్రీధర్ యాలాల





హైదరాబాద్, అక్టోబర్ 18, 2024 (నమస్తే హైదరాబాద్): నగరంలోని తార్నాక వైబ్ మీడియా కార్యాలయంలో ఘనంగా వైబ్ మీడియా లోగో ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా జరిగింది ఈరోజు ఒక కొత్త శకానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు, మీడియా ప్రముఖులు, కళాకారులు పాల్గొనడం విశేషం. ఈ చానల్ ప్రారంభం ద్వారా సమకాలీన ఎంటర్టైన్మెంట్ రంగంలో నూతన ఒరవడిని సృష్టించేందుకు వైబ్ మీడియా సిద్ధంగా ఉందని వారు తెలిపారు.

VIBE MEDIA
Where Every Moment is a Vibe!

ఈ సందర్భంగా నెట్జ్ మీడియా గ్రూప్ అధినేత, వైబ్ మీడియా ఛైర్మన్ శ్రీధర్ యాలాల మాట్లాడుతూ, వైబ్ మీడియా వ్యాపార విధానం, కంటెంట్ నాణ్యత, సాంకేతికతను వినియోగించుకుని ప్రేక్షకులకు అత్యుత్తమ వినోదం అందించడానికి చానల్ కట్టుబడి ఉందని తెలిపారు. కంటెంట్ కేవలం వినోదం మాత్రమే కాకుండా, ఆలోచనలకు దారితీసేలా ఉండాలని, వినోదాన్ని నూతనంగా నిర్వచించడానికి వైబ్ మీడియా కృషి చేస్తుందని చెప్పారు. యువత కోసం ఉండే అవకాశాలపై చర్చిస్తూ, వాణిజ్యపరమైన, సామాజిక అంశాల కలయికతో సరికొత్త కార్యక్రమాలను రూపొందించడం ద్వారా ఈ చానెల్ సుదీర్ఘకాలం ప్రభావాన్ని చూపించేలా కృషి చేస్తామని తెలిపారు .

గ్రీన్ క్యూరీస్ ఎండీ పీవీ రమణ మాట్లాడుతూ, వినూత్నతకు పెద్ద పీట వేసే వైబ్ మీడియా, కొత్త అవకాశాలను సృష్టిస్తూ, ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదిస్తుందని తెలిపారు. కార్యక్రమాల్లో కలగలిపిన రకాలత మరియు సృజనాత్మకతతో వైబ్ మీడియా త్వరలోనే ఒక పెద్ద బ్రాండ్గా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ యంగ్ లీడర్స్ ఫౌండర్ - ప్రెసిడెంట్ టి జయంత్ తన ప్రసంగంలో వైబ్ మీడియా ద్వారా అనేక కళాకారులు, యువత సృజనాత్మకంగా వ్యక్తీకరించుకునే వేదికను పొందుతారని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ, ప్రజలకు సాంస్కృతికంగా, సామాజికంగా ఉపయోగకరమైన కంటెంట్ అందించడంలో ఈ చానల్ ముందంజలో ఉంటుందని అన్నారు.

బిజెపి ఎండోమెంట్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అర్పిత ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, "వైబ్ మీడియా ఎంటర్టైన్మెంట్ చానెల్ ప్రారంభం మా రాష్ట్రంలో సాంస్కృతిక, సామాజిక రంగాల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. ఈ చానల్ ద్వారా యువతకు కొత్త అవకాశాలు, ప్రతిభను ప్రదర్శించడానికి మరింత వేదికలు లభిస్తాయి" అని అన్నారు. నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ సోమన్న ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, వైబ్ మీడియా ఎంటర్టైన్మెంట్ చానెల్ యొక్క సృజనాత్మకతను, నూతన కంటెంట్ ప్రసారం చేయడంలో తీసుకుంటున్న కృషిని ప్రశంసించారు. వారు మాట్లాడుతూ, "వైబ్ మీడియా కొత్త తరహా వినోదాన్ని ప్రేక్షకులకు అందించడంతో పాటు, యువతకు మరియు కొత్త సృజనాత్మకులకి వేదికగా నిలుస్తుంది. ఈ చానెల్ భారతీయ మీడియా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించడానికి కీలకపాత్ర పోషించనుంది" అన్నారు.

వైబ్ మీడియా ఎంటర్టైన్మెంట్ చానల్ ప్రారంభం మీడియా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ, అత్యున్నత క్వాలిటీ కంటెంట్ అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వైబ్ మీడియా ఛైర్మన్ మరియు నెట్జ్ మీడియా గ్రూప్ అధినేత శ్రీధర్ యాలాల, వారి అబ్బాయి ఆరోన్ చంద్ర, గ్రీన్ క్యూరీస్ ఎండీ పీవీ రమణ, తెలంగాణ యంగ్ లీడర్స్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ టి జయంత్, బిజెపి ఎండోమెంట్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అర్పిత, నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ సోమన్న, సీనియర్ జర్నలిస్ట్ శంకర్, వైబ్ మీడియా టీం సభ్యులు ప్రకాష్, కృష్ణ, సిద్ధార్థ్, కె. లక్ష్మీ నరసింహ, సామ్రాట్, అరవింద్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత, వైబ్ మీడియా టీం సభ్యులు తమ ఉత్సాహం వ్యక్తం చేస్తూ, చానెల్లో వచ్చే కార్యక్రమాలపై ప్రజల రుచి మరింత విస్తరించబోతున్నట్లు తెలిపారు.

తార్నాకలో జరిగిన వేడుక మనసు హొరా హొరీ,
నెట్జ్ చైర్మన్ శ్రీధర్ యాలాల మాటలు స్ఫూర్తి భారీ,
గ్రీన్ క్యూరీస్ రమణ గారి అభినందన మెరుగు,
టి జయంత్ గారి ఉత్సాహం అందరి హృదయాలను చేరువ.
అర్పిత మాటల్లో భవిష్యత్తు ఆశ,
సోమన్న ప్రసంగంలో సృజనాత్మకతను చూశావు ఆశ,
వైబ్ మీడియా రంగంలో పుటించనుంది కొత్తదనం,
ప్రేక్షకుల హృదయాలలో చేరనుంది విశ్వాసం.

# మియాపూర్ ప్రాంతంలో చిరుత సంచారం



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి, నగరం నడిబొడ్డున చిరుత పులి సమాచారం కలకలం రేపింది. కాంక్రీట్ జంగిల్ లా మారిన నగరంలో శుక్రవారం రాత్రి చిరుత సంచారంతో జనాలు ఒకింత ఆశ్చర్యానికి గురి కావడమే కాక.. ఆందోళనకు గురి చేసింది. మియాపూర్ మెట్రో స్టేషన్ వెనకాల నడిగడ్డ తండా ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు గుర్తించిన స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో నడిగడ్డ ప్రాంతానికి చేరుకున్న పోలీసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఈ సమాచారం అందుకున్న పోలీసులు చిరుత కోసం గాలిస్తున్నారు. నగరంలో అది మియాపూర్ ప్రాంతంలో చిరుత సంచరించడం ఇప్పుడు సంచలనంగా మారింది. అసలు చిరుత ఎక్కడి నుంచి వచ్చింది. ఈ ప్రాంతంలో ఒక్కటి మాత్రమే ఉందా.. దీనితో పాటు ఇంకా చిరుతలు ఉన్నాయా అనేది ఆందోళనగా మారింది.

# డ్రైనేజీ లైన్ మరమతు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పర్యటించి డ్రైనేజీ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం డ్రైనేజీ కంట్రోల్ ట్యాంక్ పొంగి కాలనీలో వరద నీరు వచ్చిన విషయం అందరికి తెలిసిందే, అయితే ఇప్పుడు ఆ వరద నీరు అంత క్లియర్ చేసిన సరే భవిష్యత్తు లో సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా మ్యాన్ హిల్స్ అన్ని క్లియర్ చేసి డ్రైనేజీ లైన్ ను శుభ్రం చేయాలని అన్నారు. అలాగే కాలనీలో పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మించి నీరు నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జి.రవి, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# నారపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్ కేసర్ అక్టోబర్ 18 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, నారపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఏ ఈ సతీష్ తెలిపిన ప్రకారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు విద్యుత్ నిలిపివేయు సమయాలు శనివారం ఉదయం 11:30 నుండి 12 వరకు కొర్రెముల విలేజ్, చౌదర్ గూడా విలేజ్, వెంకటాపూర్ విలేజ్, మక్త విలేజ్, తెనుగుడం విలేజ్, మధ్యాహ్నం 12 నుంచి 12:30 వరకు అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ కాలనీ, రాజీవ్ సద్భావన, పోచారం, బొక్కను గూడ, బుగ్గనగర్, యమనం పేట్, ఇస్మాయిల్ ఖాన్ కూడా, ఎన్ఎఫ్సీ కాలనీ, జైపురి కాలనీ. మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 వరకు జోడిమెట్ల ఎక్స్ రోడ్, అన్నా నగర్, కాకతీయ నగర్, డాక్టర్ అరుంధతి, స్వర్ణ గిరి, వైష్ణవ కాలనీ, చౌదరిగుడా విలేజ్. మధ్యాహ్నం 1:30 నుంచి 2.00 వరకు అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జై పూరి కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ ఓల్డ్ విలేజ్ కాలనీలలో విద్యుత్ నిలిపివేయబడుతుందని ప్రజలందరూ గమనించగలరు

# బోడుప్పల్ 15వ డివిజన్లో శరవేగంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులు

**పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్**

**నాణ్యతలో రాజీ పడకుండా రోడ్డు నిర్మించాలని ఆదేశం**



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్లో బీటి రోడ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మల్లాపూర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి సూరజ్ నగర్ కాలనీ వరకు చురుకుగా సాగుతున్న బీటీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ పర్యవేక్షించారు. నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను,అధికారులను కొత్త దుర్గమ్మ కూడా ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే చెంగిచెర్ల బోడుప్పల్ ప్రజలకు అత్యంత సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సూరజ్ నగర్ కాలనీ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్,సిద్ధులు,అక్బర్,పద్మారెడ్డి, బాలరాజ్,రమణారెడ్డి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి(నమస్తే హైదరాబాద్) : తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి ని శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు..

# సీనియర్ హీరో భాను చందర్ కుమారుడిని చూశారా?



సీనియర్ హీరో భాను చందర్ గురించి తెలుగు ఆడియెన్స్ కు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 80-90వ దశకంలో స్టార్ హీరోగా వెలుగొందారాయన. ముఖ్యంగా యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారీ ట్యాలెంటెడ్ యాక్టర్. 1978లో వచ్చిన మన ఊరి పాండవులు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు భాను చందర్. మొదటి సినిమాతోనే నటన పరంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత బెబ్బులి, ఆడవాళ్లు మీకు జోహార్లు, సత్యం శివం, వంశ గౌరవం, ఇద్దరు కిలాడీలు, మెరుపు దాడి, రేచుక్క, పున్నమి రాత్రి ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోయాడు. ముఖ్యంగా భాను చందర్ యాక్షన్ సినిమాలకు అప్పట్లో సపరేట్ ఫ్యాన్ బేస్ ఉండేది. ఇక భాను చందర్ కెరీర్ కు బ్రేక్ ఇచ్చిన సినిమా ఏదంటే 1986లో వచ్చిన నిరీక్షణ అనే చెప్పుకోవచ్చు. ఈ సినిమాలో ఆయన నటనకు ప్రశంసలతో పాటు పురస్కారాలు కూడా వచ్చాయి. దీని తర్వాత కూడా హీరోగా పలు సినిమాల్లో నటించి మెప్పించారు భాను చందర్. అయితే కాలక్రమేణా హీరోగా వరుసగా ఫ్లాపులు ఎదురుకావడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోయాడు. సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్నారీ సీనియర్ యాక్టర్. ముఖ్యంగా పోలీసాఫీసర్ పాత్రలు వేస్తూ అభిమానులను అలరిస్తున్నారు. కాగా ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాల్లో నటించారు భాను చందర్. రామ్ (ర్యాపిడ్ యాక్షన్ మిషన్), మ్యూజిక్ షాప్ మూర్తి సినిమాల్లో ఆయన కీలక పాత్రలు పోషించాడు. అన్నట్లు భాను చందర్ సినీ వారసత్వాన్ని నిలబట్టేందుకు ఆయన కొడుకు జయంత్ భాను చందర్ కూడా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. నా కొడుకు బంగారం అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు జయంత్. 2013లో రిలీజైన సినిమా పెద్దగా ఆడియెన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ సినిమాకు భాను చందరే దర్శకత్వం వహించారు. లుక్స్, యాక్టింగ్ పరంగా జయంత్ ఆకట్టుకున్నా సినిమా సక్సెస్ కాకపోవడంతో జయంత్ పేరు పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఆ తర్వాత కూడా జయంత్ పెద్దగా సినిమాలు చేయలేదు. దీంతో అతను ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ వేరే వ్యాపార వ్యవహారాలు చూసుకుంటున్నాడని తెలుస్తోంది.

# మెడపై నలుపును చిటికెలో తొలగించే ఇంటిప్స్..



పండగ వేళ మహిళలు తమ బట్టలు, అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. పాదాల నుంచి చేతి వేళ్ల వరకు రకరాల ఆభరణాలతో అలంకరించుకుంటారు. అయితే చాలా మంది మహిళ మెడ నల్లగా ఉంటుంది. ఇదేమంత సమస్యకాదని చాలా మంది పట్టించుకోరు. మెడ మీద ఈ మొండి నలుపు కారణంగా నచ్చిన డ్రెస్ వేసుకోవడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది. లేజర్ లేదా ఖరీదైన చికిత్స ద్వారా దీనిని చాలా వరకు తగ్గించవచ్చు. కానీ డబ్బు చెల్లించి చికిత్స తీసుకోవడం అందరికీ సాధ్యం కాదు. మెడపై ఉన్న ఈ నలుపును కొన్ని ఇంటి నివారణల ద్వారా తేలిగ్గా తొలగించవచ్చు. మెడపై ఉన్న నలుపుదనాన్ని పోగొట్టుకోవాలనుకుంటే, దాన్ని తగ్గించే కొన్ని చర్మ సంరక్షణ హోం రెమెడీస్ గురించి ఇక్కడ తెలుసుకుందాం.. మార్కెట్లో లభించే ఉత్పత్తుల్లో రసాయనాలు ఉంటాయి. దీని వల్ల రియాక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. కానీ హోం రెమెడీస్ మంచి ఫలితాలను ఇవ్వగలవు.అసలు మెడపై నలుపు ఎందుకు వస్తుంది?

మెడ, మోచేతులు, మోకాళ్లపై చర్మం ముదురు రంగులో ఉంటుంది. శరీరంలోని కొన్ని భాగాల్లో మెలనిన్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ భాగాల్లో చర్మం ఇతర ప్రాంతాల కంటే కాస్త నల్లగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మన రంగు మెలనిన్ ద్వారా నిర్ణయించబడుతుంది. భారతీయులలో మెలనిన్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇక్కడ అధిక మంది ముదురు రంగులో ఉంటారు.

మెడ మీద నలుపును పోగొట్టడం ఎలా?

బంగాళదుంప రసం చర్మంపై టానింగ్ లేదా డార్క్‌నెస్ ఉంటే దాన్ని వదిలించుకోవడానికి బంగాళాదుంప రసాన్ని అప్లై చేయవచ్చు. బంగాళాదుంప రసంలో ఉండే స్టార్చ్ చర్మాన్ని లోపలి నుంచి రిపేర్ చేస్తుంది. ఇది చర్మం మెరిసేలా చేస్తుంది. మీరు చేయాల్సిందల్లా ఒక గిన్నెలో బంగాళాదుంప రసాన్ని తీసుకుని, మెడ, మోచేతులు లేదా ఇతర నల్లటి చర్మం ఉన్న ప్రాంతాల్లో అప్లై చేయడమే. అది ఆరిన తర్వాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చేయడానికి ముందుగా ప్యాచ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలి

# జియో నుంచి దిమ్మదిరిగే ఆఫర్..




రిలయన్స్ జియో దేశంలోనే నంబర్ వన్ టెలికాం కంపెనీ. దాదాపు రెండేళ్ల తర్వాత జూలై నెలలో జియో తన రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను భారీగా పెంచింది. జియో తన రీఛార్జ్ ప్లాన్‌లలో అనేక ఆఫర్‌లను ఇస్తుంది. అందుకే ఖరీదైన ప్లాన్‌లు ఉన్నప్పటికీ, ఈ రోజు కంపెనీ టెలికాం రంగంలో అతిపెద్ద సంస్థ. 49 కోట్ల మంది కస్టమర్లతో జియో నంబర్ వన్ స్థానంలో ఉంది. మీరు మీ స్మార్ట్‌ఫోన్‌లో జియో సిమ్ కలిగి ఉంటే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. వివిధ అవసరాల కోసం జియో జాబితాలో వేర్వేరు ప్లాన్‌లు ఉన్నాయి. వినోదం కోసం ప్రత్యేక ప్లాన్‌లు, డేటా బూస్టర్‌ల కోసం ప్రత్యేక ప్లాన్‌లు, ఓటీటీ కంటెంట్ కోసం ప్రత్యేక ప్లాన్‌లు ఉన్నాయి. అదేవిధంగా జియో కూడా కొన్ని గొప్ప డేటా ప్యాక్‌లను కలిగి ఉంది. కంపెనీ జాబితాలో ఒక ప్లాన్ ఉంది. దీనిలో మీరు దాదాపు రూ. 100 ఖర్చు చేయడం ద్వారా అపరిమిత డేటాను పొందవచ్చు. జియో ఇటీవల తన కోట్లాది మంది కస్టమర్ల కోసం రూ. 101 గొప్ప ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ చౌక ప్లాన్‌లో కంపెనీ ఎటువంటి పరిమితి లేకుండా వినియోగదారులకు అపరిమిత 5జీ డేటాను అందిస్తోంది. ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ ప్లాన్లలో భాగంగా దీన్ని తీసుకొచ్చింది. ఇది కేవలం ఒక డేటా ప్యాక్ మాత్రమే. ఈ డేటా ప్యాక్‌కి "ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ ం 6%+దీ%" అని పేరు పెట్టారు.

ఈ ప్యాక్ బెనిఫిట్స్ అందుకోవాలంటే ముందుగా డైలీ 1%+దీ%, 28 రోజుల వ్యాలిడిటీ అందించే ఒక బేస్ ప్లాన్‌కు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే రోజూ 1.5%+దీ% డేటా, 28-56 రోజుల వ్యాలిడిటీ కలిగిన యాక్టివ్ ప్లాన్ ఉండాలి. ఈ మూడింటిలో ఏ వ్యాలిడిటీ ప్లాన్ యాక్టివ్‌లో ఉన్నా వారు రూ. 101 ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ ం 6%+దీ% ప్యాక్‌తో రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇది 6జీబీ 4జీ డేటా ఆఫర్ చేస్తుంది. అలాగే అన్‌లిమిటెడ్ 5%+% ఇంటర్నెట్ డేటా అందిస్తుంది.

జియో ఇంతకు ముందు రూ. 51కే అపరిమిత 5జీ డేటా అందించే అప్‌గ్రేడ్ ప్లాన్‌ను తీసుకువచ్చింది. ఇది 3%+దీ 4+% డేటా కూడా అందిస్తుంది. రోజు 1.5%+దీ% డేటా, 28 డేస్ వ్యాలిడిటీ కలిగిన సింగిల్ ప్యాకేజీతో మాత్రమే దాన్ని అందించింది. అంటే దీని వ్యాలిడిటీ గరిష్టంగా ఒక నెల మాత్రమే ఉంటుంది. కొత్త ప్లాన్ మాత్రం దాదాపు రెండు నెలల పాటు అన్‌లిమిటెడ్ 5%+% ఇంటర్నెట్ ఇస్తుంది.

# అయితే ఆ మాజీ ప్లేయర్స్‌కు వెనుకే..




భారత్- న్యూజిలాండ్‌తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని చేరుకుని.. భారత్ తరపున ఈ ఘనత సాధించిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటి వరకు భారత మాజీ క్రికెటర్లు సచిన్ టెండుల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గావస్కర్ ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో చేరిన నాలుగో భారత ఆటగాడు విరాట్ కోహ్లీ. ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని చేరుకున్న 18వ ప్లేయర్ కింగ్ కోహ్లీ కావడం విశేషం. 197 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ ఈ మైలు రాయిని చేరుకున్నాడు. మిగిలిన ముగ్గురు ఆటగాళ్లతో పోలిస్తే విరాట్ కోహ్లీ టెస్ట్‌లో 9000 పరుగుల మైలురాయిని చేరేందుకు ఎక్కువ ఇన్నింగ్స్ ఆడాడు. రాహుల్ ద్రవిడ్ 176, సచిన్ టెండుల్కర్ 179, సునీల్ గావస్కర్ 192 టెస్ట్ ఇన్నింగ్స్‌లో 9 వేల పరుగుల మైలురాయిని చేరారు. టెస్ట్‌లో సచిన్ 15,921, ద్రవిడ్ 13,265, గావస్కర్ 10,122 పరుగులు సాధించారు. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు టెస్ట్‌లో 9,018 పరుగులు సాధించాడు.

బెంగళూరు వేదికగా జరుగుతోన్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగిన విరాట్.. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకంతో రాణించాడు. కోహ్లీకి టెస్ట్‌లో ఇది 31వ అర్ధ శతకం. టెస్ట్ మ్యాచ్‌లో నెం.3 ప్లేస్‌లో బ్యాటింగ్‌కు దిగి తొలి అర్ధ శతకాన్ని నమోదు చేసుకున్నాడు విరాట్ కోహ్లీ. అయితే మూడో రోజు చివరి బంతికి కోహ్లీ(70) ఔట్ అయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో అజేయంగా క్రీజులో ఉన్నాడు. వారిద్దరూ మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

మూడో రోజు ముగిసే సమయానికి భారత జట్టు మూడు వికెట్ల నష్టానికి 231 పరుగులు సాధించింది. న్యూజిలాండ్ కంటే 125 పరుగులు వెనుకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే చేతులెత్తేయగా.. న్యూజిలాండ్ 402 పరుగులు సాధించడం తెలిసిందే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..